మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 22-08-2025 | సంపుటి : 14 | సంచిక :77 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 22-08-2025 | Volume :14 | Issue:77 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

దేశంలో ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. ప్రతిపక్ష కూటమి ఇండియా అలయన్స్ తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రిటైర్డ్ న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. పార్లమెంటరీ కార్యదర్శికి ఆయన తన నామినేషన్‌ను సమర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, శరద్ పవార్, ప్రియాంక గాంధీ, తిరుచ్చి శివ తదితరులు ఉన్నారు. నామినేషన్ వేయడానికి ముందు జస్టిస్ సుదర్శన్ రెడ్డి.. పార్లమెంట్ ప్రాంగణంలోని స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఇప్పటికే ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడం కోసం తొలుత ఎన్డీఏ ప్రయత్నించింది. కానీ ఇండియా కూటమి అనూహ్యంగా సుదర్శన్ రెడ్డిని రంగంలోకి దించింది. దీంతో ఈ ఎన్నిక అనివార్యమైంది.

తెలంగాణకు చెందిన సుదర్శన్ రెడ్డి ఎంపికలో సీఎం రేవంత్ కీలకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికతో సీఎం రేవంత్ రాహుల్ గాంధీతో గ్యాప్ ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టారని విశ్లేషకులు అంటున్నారు. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి చెందిన పీవీ నరసింహా రావుకు ప్రధాని అవకాశం రావడంతో రాజకీయంగా టీడీపీకి కాంగ్రెస్ బద్ధ శత్రువు అయినప్పటికీ ఎన్టీఆర్ పీవీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తన గొప్పతనాన్ని చాటుకున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు సీఎం చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌తో పాటు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఓటింగ్ %-% ఫలితాలు

ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఆరోగ్య కారణాలతో జూలైలో రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలోనే అధికార ఎన్డీఏ, ఇండియా కూటమి తమ అభ్యర్థులను ప్రకటించాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. రేపటితో నామినేషన్ల దాఖలు గడువు ముగియనుంది. ఆగస్టు 25 వరకు నామినేషన్లను ఉపసంహరించుకునే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు మాత్రమే పాల్గొంటారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా జరుగుతాయి. సెప్టెంబర్ 9న ఎన్నికలు పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలు వెలువడతాయి. ప్రస్తుత పార్లమెంట్‌లో అధికార బీజేపీకి మెజారిటీ ఉండడంతో ఎన్డీఏ అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జర్నలిస్టుల పక్షాన బీజేపీ నిలబడుతుంది

హైదరాబాద్, ఆగస్టు21: జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీతో సహా హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులను రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో తీవ్ర నిరాశ, నిస్పృహల్లో మునిగిపోయిన జర్నలిస్టులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. జర్నలిస్టులు ఎవరూ బాధపడవద్దని సూచించారు. జర్నలిస్టులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీనేనని బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా న్యాయ నిపుణులతో ముందుగానే చర్చించి జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కకపోవడానికి కాంగ్రెస్,

2 లో



## ఈ బిల్లు మీకే కాదు.. అన్ని పార్టీలకు వర్తిస్తది..

### కాంగ్రెస్‌పై కిషన్ రెడ్డి సెటైర్ కాంగ్రెస్‌కోసం కాదు.. అందరికీ వర్తిస్తుంది..

ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, 'రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. అద్వానీ పై ఆరోపణలు వస్తే రాజీనామా చేసి తర్వాత ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. అరవింద్ కేజ్రీవాల్ జైల్లో రివ్యూమీటింగ్ పెట్టాడు. ఆరు నెలలు జైలు నుంచే సీఎంగా పరిపాలన చేసి వ్యవస్థల పరువు తీశాడు. జైలు కు వెళ్లి కూడా తమిళ నాడు మంత్రి సెంథిల్ బాలాజీ పదవిలో కొనసాగాడు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. దీనిపై మేధావులు,విద్యావంతులు ప్రజలు చర్చించాలి. నైతిక విలువల రాజకీయాల కోసమే ఈ బిల్లు తీసుకువచ్చాం' అని స్పష్టం చేశారు.

లోక్ సభలో ఈ బిల్లు విషయంలో కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. గురివింద రాజకీయాలు చేసే పార్టీలే ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాయి. నిజాయితీ పాలన చేస్తే ఎవరూ జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. అవినీతి అధికారులకు ఏవిధమైన శిక్ష ఉంటుందో అవినీతి రాజకీయ నాయకులకు శిక్ష తప్పదు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారు. ఎప్పుడూ ఎన్నికలు జరిగినా మూడు రాష్ట్రాల్లో ఉన్న కాంగ్రెస్ ఓటమి ఖాయం. ఎన్నికలు వస్తే మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ భయంకరంగా ఓడిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. అలాగే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కేటీఆర్ మద్దతు ఎవరు అడిగారని ఈ సందర్భంగా అన్నారు. ఆర్టికల్ 75 (ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల నియామకం), ఆర్టికల్ 164 (సీఎంలు, రాష్ట్ర మంత్రుల నియామకం)లతో అనుసంధానిస్తూ 130వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర



హెూం మంత్రి అమిత్ షా లోక్ సభలో ప్రతిపాదించారు. అంతేకాదు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జమ్మూ కశ్మీర్‌కు కూడా ఈ నియమాలు వర్తించేలా యూనియన్ టెరిటరీస్ (సవరణ) బిల్లు %-% 2025, జమ్మూ అండ్ కాశ్మీర్ రీ ఆర్గనైజేషన్ (సవరణ) బిల్లు %-% 2025లను కూడా ప్రవేశపెట్టారు.యూరియాపై క్లారిటీ..

ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియాపైనా కేంద్రమంత్రి స్పందించారు. తెలంగాణ మంత్రులు ప్రతిరోజూ యూరియా లేదు అంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. యూరియాను కొందరు నిల్వ చేసుకుంటున్నారు. పెద్దఎత్తున్న యూరియాను ఇతర వాటికి తరలిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడిగినా.. అడగకపోయినా.. యూరియా ఇస్తాము. పెద్దరైతులు యూరియాను నిల్వచేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. కేంద్ర ప్రభుత్వం దాదాపు 2300 సబ్సిడీతో రైతులకు యూరియా ఇస్తోంది. క్రిపోకో నుంచి 17,500 మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రాబోతుంది. చైనా,ఉక్రెయిన్ నుంచి రావాల్సింది కొంత ఆలస్యం అయింది. తమిళనాడు పోర్ట్ నుంచి 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రానున్నదని స్పష్టం చేశారు.

## సీసీఎల్ఏ లో 217 పోస్టులను మంజూరు చేసిన రేవంత్ సర్కార్



హైదరాబాద్, ఆగస్టు 21 : సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లో 217 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పాటు, 15 రెవెన్యూ మండలల్లో 189 పోస్టులను కూడా త్వరలో భర్తీ చేయనుంది. ఇక, కొత్తగా ఏర్పడిన 2 రెవెన్యూ డివిజన్‌ల కోసం 28 పోస్టులు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ సర్కార్ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ పోస్టులను ఆదిలాబాద్ జిల్లా, మహబూబ్‌నగర్, వనపర్తి, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నల్గొండ, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భర్తీ చేసేందుకు ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనుంది.

## కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు



వరంగల్, ఆగస్టు21 మాజీ మంత్రి కేటీఆర్ చేసిన కాంగ్రెస్ థార్డ్ క్లాస్ పార్టీ అన్న వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. పదేళ్ల అధికారంలో ఉండి... ఇప్పుడు అధికారం పోయేసరికి కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముందు కేసీఆర్‌ను అసెంబ్లీకి రప్పించి తర్వాత కేటీఆర్ మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఇవాళ(గురువారం) వరంగల్ నగర అభివృద్ధిపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు మంత్రి కొండా సురేఖ. ఇందుకోసం తాను తిరుపతి జేఈవో సలహా కూడా తీసుకున్నానని చెప్పుకొచ్చారు. టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎయిర్ పోర్ట్‌కు భూములిచ్చిన రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.34 కోట్లు వేశామని ప్రకటించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై డీపీఆర్ సిద్ధం చేశామని, అనుమతి రాగానే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఎయిర్ పోర్ట్ పూర్తయితే వరంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ బస్టాండ్ త్వరలోనే పూర్తి చేస్తామని మాటిచ్చారు. వరంగల్‌లో మొన్నటి వరదల్లో కొన్ని ఇళ్లు దెబ్బతిన్నాయని.. వారిని ఆదుకుంటామని మాటిచ్చారు. దేవాదాయశాఖ భూములను రక్షించడం తమ బాధ్యత అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు

## కేటీఆర్ కీలక నిర్ణయం..

# కవిత లేఖాస్త్రం



2 లో

## జర్నలిస్టుల పక్షాన బీజేపీ నిలబడుతుంది

బీఆర్ఎస్ పార్టీల అవకాశవాద రాజకీయాలే కారణమని విమర్శించారు. ఓట్లపై ఉన్న శ్రద్ధ జర్నలిస్టులతో సహా పేదవర్గాలను ఆదుకోవడం లేదని దుయ్యబట్టారు. అరుణాచల్ ప్రదేశ్ పర్యటనలో ఉన్న బండి సంజయ్ కుమార్ జర్నలిస్టుల పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసిన సమాచారం తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీతో సహా హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులను రద్దు చేస్తూ 2024లో ఇచ్చిన తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడం దురదృష్టకరం. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల వైఫల్యమే. న్యాయ నిపుణులతో చర్చించకుండా తూతూమంత్రంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తూ జీవో జారీ చేశారు. న్యాయస్థానంలో ఆయా ప్రభుత్వాలు సరైన వాదనలను వినిపించడంలో పూర్తిగా వైఫల్యం చెందడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావిస్తున్న జర్నలిస్టుల జీవితాలు దుర్భరంగా మారాయి. చాలీచాలని జీతాలతో పనిచేస్తూ అద్దె ఇండ్లలో నివసిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు సమాజమంతా తీవ్ర నిరాశలో ఉంది. వారిని ఆదుకుని అండగా నిలవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోకపోతే వారికి న్యాయం చేసే బాధ్యత బీజేపీ తీసుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే. అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయ నిపుణులతో చర్చించి న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లను నిర్మించి ఇస్తాం' అని బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.

## కేటీఆర్ కీలక నిర్ణయం.. కవిత లేఖాస్త్రం

హైదరాబాద్, ఆగస్టు 21: బీఆర్ఎస్ పార్టీలో అధిపత్యం కోసం జరుగుతున్న అంతర్గత పోరు తారా స్థాయికి చేరుకొంది. ఇంకా చెప్పాలంటే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కుమారుడు కేటీఆర్‌కు కుమార్తె కల్వకుంట్ల కవిత మధ్య పరిస్థితి ఉప్పు నిప్పుగా మారింది. అలాంటి వేళ.. కవిత ఎపిసోడ్‌పై బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. తాజాగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కవితను ఆమె పదవి నుంచి సోదరుడు కేటీఆర్ తొలగించారు. కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో అమెరికా పర్యటనలో ఉన్న కల్వకుంట్ల కవిత స్పందించారు.ఆ క్రమంలో సింగరేణి కార్మికులకు కవిత గురువారం ఒక బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్ లక్ష్యంగా కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీలో తాజాగా ఇటీవల చోటుచేసున్న పరిణామాలపై కె. కవిత తీవ్ర ఆందోళన చెందారు. బీఆర్ఎస్ పార్టీలో తనపై కుట్ర జరుగుతోందని కవిత మరోసారి ఆరోపించారు.తాను ప్రశ్నించినందునే పార్టీలో తనపై కొందరు కక్ష కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ హితం కోరి తాను మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశానని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పార్టీలోని నేతలు తన పట్ల కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖ తర్వాత తనను వేధింపులకు గురిచేస్తున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాను అమెరికా పర్యటనలో ఉండగా.. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తనను టీబీజీకేఎష్ (%దీ+ఖూ%) నుంచి తొలగించారని ఆ లేఖలో ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.

విదేశీ పర్యటనలో కవిత..

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు , ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆమె చిన్న కుమారుడు ఆర్యకు అమెరికా యూనివర్సిటీలో సీట్ వచ్చింది. దీంతో అతడిని యూనివర్సిటీలో జాయిన్ చేసేందు ఆర్యతో కలిసి ఆమె అమెరికాకు వెళ్లారు. ఈ పర్యటనకు వెళ్లే ముందు బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తన కుటుంబంతో కలిసి కవిత కలిశారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో తండ్రి కేసీఆర్ నుంచి కల్వకుంట్ల కవిత కుటుంబం ఆశీర్వాదం తీసుకుంది. ఆ వెంటనే కవిత కుటుంబం హైదరాబాద్‌కు చేరుకుంది. ఆ మరునాడే తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు పయనమైయ్యారు. ఆమె విదేశీ పర్యటనలో ఉండగా.. సింగరేణి సంస్థలకు చెందిన పదవిని కొప్పుల ఈశ్వర్‌కు కేటీఆర్ కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో సింగరేణి కార్మికులను ఉద్దేశిస్తూ.. కల్వకుంట్ల కవిత అమెరికా నుంచి లేఖ రాశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో అన్నచెల్లమ్మల మధ్య పోరు తార స్థాయికి చేరిందనే వార్తలు వెలువడుతున్నాయి.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను డి ఈ. బాలకృష్ణ, ఏ ఈ. వినీత్ లతో కలిసి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ గురువారం పర్యవేక్షించారు.చాలా కాలంగా పెండింగ్లో ఉన్న అన్నపూర్ణ కాలనీలో రోడ్డు వేయడం వల్ల ఇక్కడ బస్తీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని కార్పోరేటర్ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, దేవులపల్లి యాదగిరి, అశు, కట్ట బుచ్చన్న గౌడ్, రవి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వి బి జే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

### - ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్ ):** వారాహి సేల్స్ అండ్ వి బి జే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 108 మంది గర్భిణీ స్త్రీలకు మల్లాపూర్ అంబేద్కర్ భవన్ లో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్



కార్పొరేటర్ , మీర్పేట్ ఎస్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వి బిజెపి ఫౌండేషన్ వారు గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం జరపడం శుభదాయకమన్నారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విబీజే ఫౌండేషన్ రాజు, సత్యవతి ప్రసన్న ,మణిదీప్ ,స్పందన అల్వాల్ ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి మేడం, సూపర్వైజర్ భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### -గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే

### -కోటి రూపాయల నగదు మరియు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది. గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే తెలిపారు.మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ ల కుటుంబ సభ్యులను



ఎమ్మెల్యే పరామర్శించారు.అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపడతాం

### - ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన నిమజ్జన ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ కమిషనర్ రాజు








**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** వినాయక నిమజ్జనం సక్రమంగా జరిగేలా అవసరమైన చర్యలు చేపడతామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి. రాజు పేర్కొన్నారు. గురువారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఉప్పల్ నిమజ్జన ప్రత్యేక సమావేశం గణేష్ మండప నిర్వాహకులతో నిర్వహించారు. సమావేశంలో ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ ( ఎస్ హెచ్ ఓ ) కే భాస్కర్, మున్సిపల్ ఈఈ. హరిలాల్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు, అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి, విద్యుత్ శాఖ ఏడి ఈ రవీందర్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సౌశల్య రాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. సూచించిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని తెలిపారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు గత ఏడాది నిమజ్జనం సమయంలో తలెత్తిన సమస్యలను గుర్తు చేస్తూ అలాంటి సమస్యలు పురావృతం కాకుండా చూడాలని సూచించారు. మంటప నిర్వహకులు డ్రైనేజీ, రోడ్ల గుంతలు, చెట్ల కొమ్మల సమస్యలు విద్యుత్, శానిటేషన్ సమస్యలపై చర్చించగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ విగ్రహాలను ఏర్పాటు చేసే లోపల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రధాన రహదారి విగ్రహ నిమజ్జనం రోజు వరకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మండప నిర్వాహకులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తే అధికారులు స్పందించకపోతే తనకు నేరుగా ఫోన్ చేసినట్లయితే నేను దగ్గరుండి పనులు పూర్తి చేయిస్తానని డిప్యూటీ కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రేవెల్లి రాజు, గోనే శ్రీకాంత్ ముదిరాజ్, మార్న్ని ఫణిందర్, సంఘీ స్వామి యాదవ్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, దువ్వల రమేష్, రామరాజు యాదవ్, తెలంగాణ సంపత్, సామల నాగరాజు, రాచకొండ శివకుమార్, ఉప్పల్, రామంతపూర్, చిల్కానగర్, హబ్సిగూడ తదితర ప్రాంతాల భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## 81 ఏళ్ల వృద్ధుడికి వలపు వల.. నిండా ముంచిన కేటుగాళ్లు.. ఏం చేశారో తెలిస్తే..

ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు కేటుగాళ్లు రోజుకో కొత్తరకం మోసాలతో జనాలకు కుచ్చుటోపీలు పెడుతున్నారు. జనాలు కూడా ఈ మోసగాళ్లను ఈజీగా నమ్మి కష్టపడి సంపాధించి డబ్బును మొత్తం పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. అమీర్ పేట్‌కు చెందిన 81 ఏళ్ల వృద్ధుడికి జూన్ నెలలో మాయ రాజ్‌పుత్ అనే మహిళ పేరుతో వాట్సాప్‌లో కాల్స్, మెసేజ్స్ చేశారు స్కామర్స్. ఆయనతో చనువుగా మాట్లాడుతూ, మాయమాటలు చెప్పి బుట్టలో వేసుకున్న కేటుగాళ్లు.. చనువు ఏర్పడ్డాక తమ ప్లాన్‌ను అమలు చేయడం స్టార్ట్ చేశారు. తనతో చాట్ చేస్తున్న మహిళకు ఎన్నో కష్టాలు ఉన్నట్టు.. వైద్య ఖర్చులు, తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను విడిపించాలని.. అందుకు కొన్ని డబ్బులు కావాలని అతనితో చెప్పడం స్టార్ట్ చేశారు. అది నిజమేనని నమ్మిన వృద్ధుడు పలు దఫాలుగా తన చాట్ చేస్తున్న కేటుగాళ్లు ఇచ్చిన నంబర్‌కు డబ్బులు పంపడం స్టార్ట్ చేశారు. ఇలా ఆ వృద్ధుడి నుంచి మొత్తం రూ. 7 లక్షల 11 వేలు వరకు కాజేశారు కేటుగాళ్లు. అక్కడితో ఆగకుండా ఇంకా తమకు డబ్బులు కావాలని కేటుగాళ్లు ఆ వృద్ధుడిని ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేయడం స్టార్ట్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన బాధితుడు తమ కుటుంబ సభ్యుల సహాయంతో సైబర్ క్రైమ్ పోలీసులకును ఆశ్రయించాడు. జరిగిన విషయం మొత్తం పోలీసులు చెప్పి ఘటనపై ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి వారి లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో భక్తాంజనేయ స్వామి వారికి నిర్వహించిన లక్ష తమలపాకుల పూజా కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు,కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహంకాళి నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్ నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి, ఆ అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరాలాల్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ వారి చేయూత

### కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కె పి హెచ్ బి కాలనీ 2వ రోడ్ లో గల ప్రభుత్వ మండల అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగా సిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన చేయూత ప్రేమ్ కుమార్ సహకారం తో కార్యక్రమమునకు విశిష్ట అతిథిగా జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని ఆధునిక వాటర్ ప్యూరిఫైర్ ను వారి చేతుల మీదగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలికి అందజేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలని మంచి ఉద్దేశముతో లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మెగా సిటీ డిస్టిక్ - 320%ూ% గవర్నర్ డి.కోటేశ్వరరావు , వి.సత్యనారాయణ రావు , ఎం.అనిల్ కుమార్ ,మరియు సభ్యులు చేసిన సేవా దృక్పదమునకు ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కలిగినిడి ప్రసాద్ , సుంకర సాయి , అంజి,విస్సు, పాపారాయుడు ,బాబురావు, రాము ,నాగేశ్వరరావు, హరి,సురేష్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో ప్రజాప్రతినిధుల మూఖా-ముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ల సూచనలతో నిర్వహించే ప్రజావాణి ప్రజాప్రతినిధులతో ముఖాముఖీ కార్యక్రమంలో భాగంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడటంతో పాటు పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు పంపించారు....

అనంతరం మీడియాతో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...

ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి ఎక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించడం జరుగుతుంది..స్వయంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా క్షేత్రంలో ప్రజల నుండి వినతులు స్వీకరించడంతో పాటు వాటిని పరిష్కరించడంతో ప్రజలకు కూడా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఏర్పడి స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను చెప్పుకుంటున్నారు.గతంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించి, వాటిని పరిష్కరించాలన్న ధ్యాస, ఆలోచన గత పాలకులు చెయ్యలేదు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు తమ సమస్యలు ఎక్కడ చెప్పుకోవాలో తేలియలేదు, చాల రోజుల నుండి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి గాంధీభవన్ వేదికైంది.. మన ప్రభుత్వం ఏర్పడిన వెంబడే, సంక్షేమం, అభివృద్ధితో పాటు, ప్రజా సమస్యలు ఎక్కడికక్కడ పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఎన్నో పెండింగ్ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరిగింది.దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గాంధీ భవన్ లో ఆర్జీలు స్వీకరించడం జరుగుతుంది.సమస్యలపై గాంధీభవన్ కు వచ్చిన ప్రజలు సంబంధిత కార్యాలయాలకు వెళ్ళినప్పుడు అక్కడ సమస్యల పరిష్కార మార్గంలో ఏదైనా సమస్య తలెత్తుతే, తిరిగి మళ్లీ గాంధీభవన్ టీంకు సంప్రదించడానికి హెల్ప్ లైన్ నంబర్స్ కూడా ఇవ్వడం జరిగింది.ఈ ఆర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల గురించి ఆర్జీలతోపాటు పలు సమస్యలపై ప్రజలు గాంధీభవన్ కు రావడం జరిగింది.. ప్రజావాణికి వచ్చిన సమస్యలలో కొన్ని సమస్యలు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవి కూడా ఉన్నవి అలాంటి సమస్యలను సమయాన్ని బట్టి సీఎంకు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తామన్నారు...

# మల్లాపూర్ భవాని నగర్ కాలనీ ప్రధాన రహదారి గుంతలను పూడ్చివేసిన అధికారులు

### ౦ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ చొరవతో



**ఉప్పల్ ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ 5 వ డివిజన్ భవాని నగర్ కాలనీ ప్రధాన రహదారిలో అనేక ప్రాంతాల్లో గుంతల మయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను కాలనీవాసులు మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దారి పొడవున దాదాపు 6, 7 చోట్ల గుంతలు పడడంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం కలిగింది. ఆ సమస్యను సాయి కిరణ్ గౌడ్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అధికారులు వెంటనే భవాని నగర్ కాలనీ రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూర్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాలనీ వైస్ ప్రెసిడెంట్ నిర్మల, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి మట్టి వినాయకుని పంపిణీ చేసిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు

### ౦ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి కి ప్రతి సంవత్సరం మాదిరిగానే మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తూ ప్లాస్టిక్ రహీత సమాజాన్ని నిర్మించాలని జూట్ బ్యాగుల వాడకం చేయాలని సహాయ ఫౌండేషన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, న్యూ భరత్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ కాడిగే శేఖర్, గడ్డం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయశ్రీ రజాలి



**కాజిపేట్, ఆగస్టు 21 (నమస్తే హైదరాబాద్ ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 63 డివిజన్లోని జూబ్లీ మార్కెట్ మరియు జామా మస్జిద్ వీధుల్లో సిసి రోడ్ పనులను ప్రారంభించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంకు ఎన్నోసార్లు జామ మస్జిద్ మరియు జూబ్లీ మార్కెట్ విధులు చిన్న వర్షం పడితే చాలు ఇండ్లలో నీరు ప్రవహించేటి అని ఎన్నిసార్లు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వేడుకున్న పట్టించుకోలేదు కానీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఈ సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు మన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయన ఇచ్చిన మాట నెరవేర్చాడు అందుకు నాయిని రాజేందర్ రెడ్డి అన్న కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి మరియు జామా మస్జిద్ కమిటీ జూబ్లీ మార్కెట్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్ రాజ్ మహమ్మద్ షబ్బీర్ అలీ మమ్మద్ బిలాల్ బిలాల్ ఖురేషి సయ్యద్ ఆసిఫ్ మొహమ్మద్ ముస్తాక్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు,



**ఉప్పల్, ఆగస్టు 21( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ శాఖ ఉప్పల్ ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణుడు ని ఊరేగింపు కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ నెల 16 నుంచి శ్రీ కృష్ణుని ప్రతిమని ఏర్పాటు చేసి నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేశామని నిర్వాహకులు శ్రావణ్ సరితా గిరిమాజి శ్రీనివాస్ శ్రీలత స్వరూప ఇందుశ్రీ రవీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు గిరి కుమార్ శశిధర్ ,ముకుందా మధు విజయ్ పాల్ రెడ్డి కాలనీవాసులు శ్రీకృష్ణుని భక్తులు తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ





**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ విద్యుత్ షాక్ ఘటనలో మృతి చెందిన ఐదుగురి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ గురువారం రాత్రి ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ. జలీల్ పాషా ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. భాధితులకు న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశము కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ జలీల్ పాషా,మల్లేష్, ఉదయ్, అజ్మత్ పాషా,జంగారెడ్డి, రాజమల్లు, సందీప్,వెంకటేశ్వర్లు,సంతోష్, చంచులు,ముత్యాల జంగయ్య,వెంకటేష్,అశోక్ రెడ్డి, కరుణాకర్,సాయిలు,శోభ,సువర్ణ, వాసవి, ఇస్మాయిల్, సతీష్,ఆధ్వయ, అరుణ్,నరేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు



నమస్తే హైదరాబాద్ శేరిలింగంపల్లి : హైదరాబాద్, మాదాపూర్‌లో ప్రభుత్వ భూములపై కన్నేసిన కబ్జాదారులకు హైడ్రా గట్టి షాక్ ఇచ్చింది. భారీ ఆపరేషన్ చేపట్టి, సుమారు రూ.400 కోట్ల విలువైన అత్యంత ఖరీదైన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. శేరిలింగంపల్లి మండలం పరిధిలోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో ఈ కూల్చివేతలు జరిగాయి. మొత్తం 16,000 చదరపు గజాల విస్తీర్ణంలో అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు.ఈ స్థలం లో కబ్జాకు గురైన 8,500 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు పార్కులు, 5,000 చదరపు గజాల రోడ్లతోపాటు, 300 గజాల ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన హోటల్ షెడ్లను కూడా తొలగించారు. 'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఒక ఫిర్యాదు ఈ భారీ ఆపరేషన్‌కు కారణమైంది.జూబ్లీ ఎన్‌క్లేవ్ లేఅవుట్‌లోని పార్కును జైహింద్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేశారంటూ స్థానికులు హైడ్రా కు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలు నిజమేనని నిర్ధారించుకున్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు గురువారం ఈ కూల్చివేతలు చేపట్టారు.భూమిని స్వాధీనం చేసుకున్న అనంతరం, పార్కుల చుట్టూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలం అని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ కబ్జాలకు పాల్పడిన వారిపై పోలీస్ కేసులు కూడా నమోదు చేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ లేఅవుట్‌కు 1995లో అనుమతులు రాగా, 2006లో ప్రభుత్వం దీనిని రెగ్యులరైజ్ చేసింది.

## భాగ్యనగర్ ఉత్సవ సమితి ఉప్పల్ కో కన్వీనర్ గా పోతగాని గోపాల్ గౌడ్





**ఉప్పల్, ఆగస్టు 21 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి ఆధ్వర్యంలో నాచారం డివిజన్ పరిధిలో గురువారం జరిగిన సమావేశంలో ఉప్పల్ కో-కన్వీనర్ గా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ని నియమిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కమిటీ ప్రకటించారు.

ఈ సందర్భంగా కో-కన్వీనర్ గా నియమితులైన పోతగాని గోపాల్ గౌడ్ గారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంటే నాకు ఈ బాధ్యతను ఇచ్చిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి కేంద్ర ప్రధాన కార్యదర్శి శశిదర్ రెడ్డి , కేంద్ర కమిటీ కార్యదర్శి బుచ్చిరెడ్డి , పార్లమెంట్ కో -కన్వీనర్ రెవెళ్ల రాజు , ఉప్పల్ అసెంబ్లీ ఉత్సవ సమితి కన్వీనర్ చల్లా ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలియచేస్తూ నాకు ఇచ్చిన భాధ్యతను శ్రద్ధగా నిర్వహిస్తానని మన హిందూ సంప్రదాయాలను భావితరాలకు అందచేసేవిదంగా పనిచేస్తూ హిందూ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రతి మండపలో సనాతన ధర్మంలో హిందూ సాంప్రదాయలను ప్రతిభింబించేలా మండపాల నిర్వహణ మరియు ఆ గణనాదునికి పూజలు జరిగేలా చూస్తానని పేర్కొన్నారు.

## నాంది పూజతో నడయాడిన శ్వేతార్కలయం శ్వేతార్కలో ప్రారంభమైన16 రోజుల నవరాత్రి ఉత్సవాలు





**కాజీపేట్ ఆగస్టు 21 నమస్తే హైదరాబాద్** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకలు నేటితో ప్రారంభమయ్యాయి తొలుత స్వామివారికి ఉదయం ఐదు గంటలు 30 నిమిషాలకు సుప్రభాత సేవ అనంతరం శ్వేతార్క గణపతి స్వామి వారి సహస్రనామ స్తోత్రం పారాయణము అనంతరం స్వామివారికి అభిషేకము అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ అనంతరం భక్తుల గోత్ర అమలచే విశేష పూజలు అనంతరం మండపస్థిత ఆవాహిథ దేవత నవగ్రహ పూజ హోమము 16 రోజుల పాటు ఉత్సవ పూజ పంచాంగ దీక్షతో గణేశ యాగము అనంతరం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక శివాభిషేకం సహస్రనామార్చన సహస్ర మోదకాలతో సహస్రనామార్చన అనంతరం సాయంత్రం ఏడు గంటలకు శ్రీమతి నాంపల్లి నాగా శ్రీ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది అనంతరం ఏడు గంటల 30 నిమిషాలకు రాజ దర్బారు సేవ నిర్వహించడం జరిగింది ఈభక్తులందరికీ మధ్యాహ్నము మరియు రాత్రి వేళల్లో మహా అన్నదానం జరిగింది కార్యక్రమాలు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణ శర్మ మరియు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు గజవాడ అనంతశర్మ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి మనోజ్ త్రిపాటి హరికృష్ణ మరియు దేవాలయ కార్యకర్తలు ఉమాదేవి ఉమారాణి భాగ్యలక్ష్మి రాధా సుజాత సులోచన సునీత అనురాధ వెంకటసై గంటా సీనమ్మ విజయ కోటి కవిత సాయి తేజ స్వరూప్ చంద్ ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

## చందానగర్ మలబార్ గోల్డ్ డైమండ్స్ లో వ్యాన ఆవిష్కరణ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మలబార్ గోల్డ్ డైమండ్స్ లో సరికొత్త రత్నాభరణ సేకరణ అయిన "వ్యాన " ను గురువారం చందానగర్ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వినియోగదారులు ఆవిష్కరించారు. వజ్రంతో ప్రేరేపితమైన తేజస్సును, వర్ణరంజితంగా శక్తివంతమైన రత్నాలను 18, 22 క్యారెట్ల బంగారం తో ఎంతో శ్రద్ధగా వ్యానను సుందరంగా రూపొందించారు. వ్యాన అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదని, ఇది మహిళ స్ఫూర్తి అనేక చాయులకు ప్రశంస అని స్టోర్ ఇంచార్జి దీపక్ వివరించారు. వ్యానలోని ప్రతి రత్నం, మహిళలోని బలం, దయ, వ్యక్తిత్వం కథను చెబుతోందన్నారు. వ్యాన ఆభరణాలు ధరించే మహిళల మాదిరిగానే, ప్రతి ఆభరణం నిజంగా ప్రత్యేకమైన తేజస్సును ప్రసరింపజేస్తుందన్నారు. ప్రతి ఫెస్టివల్ లో భాగంగా వినియోగదారులు అన్ని రకాల రత్నాలు, అన్ కట్ వజ్రాల ఆభరణాల తరుగు చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపు పొందవచ్చని అన్నారు.

## లి మియాపూర్‌లో విషాదం... ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద మృతి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మక్త మహబూబ్పేట్ కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో స్థానికుల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతుల్లో అత్త, మామ, భార్య, భర్త, రెండేళ్ల చిన్నారి ఉన్నారని గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుల్లో ఉప్పరి లక్ష్మయ్య(60), అతని భార్య ఉప్పరి వెంకటమ్మ(55), అల్లుడు అనిల్(32), కుమార్తె కవిత(24), రెండేళ్ల చిన్నారి ఉన్నారు. మృతులంతా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా సేడం మండలం రంజోలి వాసులుగా గుర్తించారు. వీరంతా ఒకే ఇంట్లో మృతి చెందడంతో ఇది ఆత్మహత్యా లేక హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఘటనపై సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు, క్లూస్ టీంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టు మార్టం నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తాయని పోలీసులు చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. అలాగే ఆ ప్రాంతంలో ఉన్న స్థానికులను, బంధువులను విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబ నేపథ్యం, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు.

# లింగాకర్షణ బుట్టలపై అవగాహన సదస్సు

## ఉచితంగా బుట్టల పంపిణీ



**యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల (నమస్తే హైదరాబాద్ )**పత్తి పంటలో గులాబీ రంగు పురుగుల నివారణకు, పంట నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగపడతాయని గుండాల ఎల్డిసి ప్రతినిధి అఖిలేష్, ఏవో సూరజ్, మారి పియూ మేనేజర్ మల్కాపురం ప్రమోద్ అన్నారు. మండలంలోని వస్తకొండూరు గ్రామంలో రైతులకు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణ, నష్ట పరిమితి శాతాన్ని గుర్తించడానికి లూయిస్ డెఫ్రస్ కంపెనీ ఆధ్వర్యంలో మోడర్న్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహించిన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పత్తి పంటలో గులాబీ రంగు పురుగులు అరికట్టడానికి రసాయనాలు వాడకుండా ఒక ఎకరానికి ఎనిమిది నుంచి పది లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులకు శాస్త్రీయ పద్ధతులు, ముందస్తు జాగ్రత్తలు, సమర్థవంతమైన నియంత్రణ మార్గాలపై నిపుణులు క్లుప్తంగా వివరించారు. పత్తి పంటను కాపాడుకోవడంలో సమయానికి చర్యలు తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. లింగాకర్షణ బుట్టల యొక్క ప్రాముఖ్యతను ఉపయోగాలను రైతులకు వివరించారు. వ్యవసాయంలో సమగ్ర పంట సస్యరక్షణ విధానాల గురించి వివరించారు. పత్తి పంటలో అధిక దిగుబడి సాధించుటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. పత్తి పంటలో వచ్చే తెగుళు ,, గులాబీ రంగు పురుగు పత్తి పంటలో ప్రధాన సమస్య కాబట్టి లింగాకర్షణ బుట్టల సహకారంతో నివారించవచ్చని తెలిపారు. ఎల్డిసి సంస్థ వారు బీసీఐ రైతులకు లింగాకర్షణ బుట్టలు ఉచితంగా పంపిణీ చేశారు. కాబట్టి రైతులు తప్పనిసరిగా పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేయకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రీశైలం,

ఎల్డీసీ ప్రతిదీ అఖిలేష్, మారిసంస్థ పియూ మేనేజర్ మల్కాపురం ప్రమోద్, పియూ కోఆర్డినేటర్ పేరపు నరేష్, పాలడుగు మహేష్, గుగులోతు తిరుపతి, ధరావత్ గణేష్, కాలి అనిల్ కుమార్, బుంగ శిరీష, ఏలూరి మనోజ తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో పడక వేసిన శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి

**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గ్రామాలలో శానిటేషన్ పనులు మొత్తం పడక వేసిన పరిస్థితి నెలకొని ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. తొర్రూర్ కేంద్రంలో ఎంపీడీవోకు ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మునిసిపాలిటీ పరిధిలో చెత్తాచెదారం పేరుకుపోయి మురికి వాసనతో కంపు కొడుతున్నటువంటి తరణం నెలకొని ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విష జ్వరాలతో ముఖ్యముగా మలేరియా, డెంగ్యూ వివిధ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నరని అన్నారు. ఈ పరిస్థితుల్లో

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ గ్రామస్థాయి నుండి సర్వేలు నిర్వహించి ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ద్వంద వైఖరిని విడనాడి ప్రజలకు మెరుగైన పరిపాలనను అందించాలని డిమాండ్ చేశారు. మాది సంక్షేమం ప్రభుత్వం అంటున్న రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలలో ఏమాత్రం నిజాయితీ లేదనిఅన్నారు. మల్టీపర్పస్ వర్కర్లకు కనీసం జీతాలు కూడా చెల్లించే పరిస్థితి లేదని స్థానిక సంస్థలు ఎన్నికలు జరగకపోవడంతో పంచాయతీకి నిధులు లేక కనీసం బ్లీచింగ్ పౌడర్లు దోమల నివారణ ఫాగింగ్లు చేయించే పరిస్థితి లేదన్నారు. మురికి కాలువలో పేరుకుపోయిన మురికిని తొలగించే పరిస్థితి లేదని, వివిధ పంచాయతీలో ట్రాక్టర్లు రిపేర్లు ఉన్నాయని పేరుతో చెత్తాచెదారం పేర్కపోయినటువంటి పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందుకనే మండల అధికారులు స్పెషల్ ఆఫీసర్లు తక్షణమే దృష్టిని కేంద్రీకరించి గ్రామాలలో పేర్కొన్న చెత్తచెదారాన్ని



తొలగించి శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేసారు.అనంతరం ఎంపీడీఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఉడుగుల రాములు, బంగారి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కై దశలవారి పోరాట





**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వెంటనే అందించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్(ఏ ఐ పికెమ్ యస్)జిల్లా కార్యదర్శముంజంపల్లి వీరన్న అన్నారు. మండలంలోని మటెడ్, పోలేపల్లి, పట్టేపురం గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద వ్యవసాయ కార్మికులతో పంచాయతీ కార్యదర్శి లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి దొరకక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదనంగా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సహాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగస్టు 1 నుండి గ్రామ,మండల,డివిజన్,జిల్లా రాష్ట్ర స్థాయి ఆందోళన కార్యక్రమాలను పిలుపు లో భాగంగా నేడు ఈ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి వాటి అమలుకు నిధులు లేవని రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పటం స్థాయిని దిగజార్చుకోవటమేనని వారు ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కరవై పట్టణాలకు వలస పోతున్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టాన్ని రూపొందించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే వ్యవసాయ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని తీవ్రతను చేస్తామని వారు హెచ్చరించారు. ఇక ఈ కార్యక్రమంలో సంఘం గజ్జి యాకయ్య, వెంకన్న సత్తయ్య రాములు వెంకటమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పోకూరు పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు

## ప్రహారి గోడను నిర్మించరా!



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని పోకూరు డిపేప్ పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని పలువురు కోరుతున్నారు. రాత్రివేళలో జోరుగాకార్యకలపాలు జరుగుతున్నాయి. మ%శీ%దు బాబులు మద్యం సేవించి గ్లాసులు, సీసాలు, మంచినీటి సీసాలు, కవర్లను అక్కడ పడేయడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పది రోజు ఉదయాన్నే పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయాలు శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొన్న ఉంది. ఇప్పటికైనా అధికారులు సంబంధించి పాఠశాల ప్రహరి గోడకు నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని కాలనీ కోరుతున్నారు.

## కంచర్ల మాలకొండయ్య చిత్రపటానికి నివాళ్ళులు..



**నమస్తే హైదరాబాద్** పొగాకు బోర్డులో పనిచేసిన అధికారులు తోటి రైతుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించిన మండల కేంద్రమైనపొన్నలూరు నకు చెందిన దివంగత కంచర్ల మాల కొండయ్య దశదినకర్మకు హాజరై ఆయనచిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్ళను అర్పించారు.ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండ్లమూడి నాగేశ్వర మిత్ర విశ్రాంత మేనేజర్లు ఎలమంచిలి విజయకుమార్ కడియాల చంద్రశేఖర రావు గూడూరు ఉ మామహేశ్వరరావు విశ్రాంత క్షేత్ర సహాయకులు మన్నేపల్లి వరప్రసాదరావు కాసరనేని సాంబశివరావు రైతు నాయకులు పొన్నగంటి రామయ్య దామా వెంకటేశ్వర్లు , గుండాల కొండారెడ్డి బొలినేని రామారావు పాల్గొని నివాళి అర్పించారు.

## నీర్మాల గ్రామంలో ఘనంగా బోనాలు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో గురువారం పాపమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాపమ్మ బోనాలతో డప్పు చప్పులతో అమ్మవారికి పసుపు కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా చింత సృజన్ కుమార్ నియామకం

**భారతీయ జనతా పార్టీ కోసం ప్రతి కార్యకర్త నాయకులను కలుపుకొని పనిచేస్తా**



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తున్న దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన చింత సృజన్ చిన్నతనంలోనే బిజెపిపార్టీ జెండా పట్టి బిజెపి పార్టీ ఏ పిలుపునిచ్చిన ముందుండి ప్రతి కార్యక్రమానికి హాజరై బిజెపి పార్టీ అన్ని విధాలుగా గుర్తించి జనగాం జిల్లా అధికారి ప్రతినిధిగా చింత సృజన్ ను గతంలో నియమించారు. ఆయన బిజెపి పార్టీ కోసం చేసిన పనులు గుర్తించి గురువారం భారతీయ జనతా పార్టీ జనగాం జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా చింత సృజన్ ను నియమించినట్లు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జనగాం జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కోసం కష్టపడి ప్రతి కార్యకర్త నాయకులను కలుపుకుపోతానని అలాగే భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. నన్ను నియమించినందుకు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాలమేరకు ఐలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన పోరెడ్డి మహేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది అయినటువంటి రేణి కుంట్ల ఐలయ్య ఉద్యోగరీత్యా పనిచేస్తుండగా కాలుజారి కింద పడిపోగా హాస్పిటల్ తరలించగా చనిపోవడం జరిగింది చనిపోయిన మృతదేహానికి పూలమాలవేసి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షుడితో పాటు ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, పి ఎస్ ఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, ఆత్మకూరు మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, మండల నాయకులు వట్టే బుచ్చి రెడ్డి, జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్( కాంటెస్టెడ్ జడ్పిటిసి అభ్యర్థి రేణి కుంట్ల పరమేశ్వరి అశోక్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కసర బోయిన సుభాష్ ,ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణి కుంట్ల ప్రవీణ్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గొర్రె సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గీకురు గట్టు స్వామి, పిట్టల రాజకుమార్ పోగుల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## చిలుకూరులో మల్టీపర్పస్ వర్కర్లకు జీవిత బీమా చేయించాలి

**నమస్తే హైదరాబాద్ ; :**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు గ్రామపంచాయతీ నిధులను జీవిత బీమా చేయించాలని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. ఈరోజు మండల పరిషత్ ఆఫీసులో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో గిరిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించాలని గ్రామంలో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, సైడ్ కాలువలు శుభ్రం చేయడం, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నరసింహారావు, ఎంపీడీవో గిరిబాబు గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు అపర సంజీవని సీఎం.ఆర్.ఎఫ్.

### వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య.
### పేదలకు గోప్ప వరం సీఎం సహాయనిధి.
### పేదలకు వైద్య నిధి-ముఖ్యమంత్రి సహాయనిధి







**నమస్తే హైదరాబాద్ :** ఈ రోజు వర్ధన్నపేట మండలం, కత్రియాల గ్రామానికి చెందిన చిక్కొండ ధూడేలు, గజ్జెల సరోజన, ఇటికాల గౌతం,కామిండ్ల రాజకుమార్ మరియు కాసు యాకమ్మ లకు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు సహకారంతో మంజూరైన 4,00,000 /-(నాలుగు లక్షలు) రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్.నాగరాజు ఆదేశానుసారం వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షులు బండారి సతీష్ గౌడ్,దేవస్థాన చైర్మన్ కట్ట వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అక్బర్,మండల మహిళా నాయకురాలు%ఠ% ఇందిరమ్మ కమిటీ సభ్యులు తీగల సునీత గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు తాటికాయాల కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు ఎలికట్టే చిన్న రాజు,మానుక మల్లయ్య యాదవ్ గారులు కత్రీయాల గ్రామములో లబ్దిదారుల నివాసాల వద్దకే వెళ్లి సదరు సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారికీ అందచేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారముతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ:-

సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అపర సంజీవనిలా నిలుస్తుందని ఏఎంసీ చైర్మన్ అభివర్ణించారు. తీవ్ర అనారోగ్యంతో పడుతున్న నిరుపేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసిలు కూడా అందించి ఎమ్మెల్యే ఆదుకుంటున్నారని తెలిపారు.

అనారోగ్యంతో ఆర్థిక స్తోమత లేక అప్పో ,సప్పో చేసి కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్న నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు ఎవ్వరూ కూడా అప్పులపాలు కాకూడదని అని భావించి వేడి నీళ్లకు సన్నీళ్ళు తోడు అన్నట్టుగా ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎం.ఆర్.ఎఫ్) నుండి ఒకే గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఏకకాలంలో 5 మందికి రూ.400000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు.

కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకుని అట్టి వైద్య ఖర్చుల సహాయం నిమిత్తం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా ఈ విధంగా "ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)" నుండి సహాయం అందిస్తున్నారని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ తో పాటు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఎక్కువ బడ్జెట్ తో వైద్యం చేయించుకోవడానికి మరియు ఖరీదైన శస్త్ర చికిత్సలు చేయించుకోవడానికి ముందస్తుగా ఇచ్చే ఎల్.ఓ.సి లు కూడా సీఎం.ఆర్.ఎఫ్ నుండి లబ్ధిదారులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందిస్తున్నారని తెలిపారు.

# మారాల రిజర్వాయర్ కు కృష్ణా జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.

### రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం





**నమస్తే హైదరాబాద్ :** రాయలసీమ ప్రాంతంలో హంద్రీ నీవా ప్రాజెక్టు రూపకర్త మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ హంద్రీనీవా ను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చింది బాబే

రాయలసీమ అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.

పుట్టపర్తి నియోజవర్గంలో 193 చెరువులకు ,2 రిజర్వాయర్లు కృష్ణా జలాలతో నింపి ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తాం

రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కామెంట్స్:

రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

కర్నూలు జిల్లా మల్యాల నుంచి జీడిపల్లి రిజర్వాయర్ కు అక్కడి నుంచి మారాల వరకు 370 కి మీ హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా,తుంగభద్ర నీటీతో పుట్టపర్తి నియోజవర్గంలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. బుక్కపట్నం చెరువు తోపాటు ఆ ప్రాంతంలో 14 చెరువులకు నీళ్లు ఇచ్చి బుక్కపట్నం మండలం మారాల రిజర్వాయర్ కు 0.04 టీఎంసీల సామర్థ్యంతో నీటి నింపుతామన్నారు. కరువు సీముగా ప్రసిద్ధిగాంచిన రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాల అందించి రాయలసీమ అపర భగీరథుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.

# కల్వకుర్తి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం....



**నమస్తే హైదరాబాద్ :** తేదీ 21/08/2025 గురువారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ప్రయివేటు కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మద్దిలేటి మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 కొల్లాపూర్ పట్టణ కేంద్రానికి గౌ మంద కృష్ణ మాదిగ రానున్నారు కావున కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల నుండి పెన్షన్ దారులను అత్యధికంగా తరలించచలని నాయకులను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయి అందులో భాగంగా కల్వకుర్తి పట్టణకి రానున్నారు 26 న జరిగే సమావేశం విజయవంతం చేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పనిలో ఉండాలి ఇక నుండి నాయకులు అందరూ కూడా ఎవరు కూడా ఇంచార్జి అనే ట్యాగ్ వాడకుండా అందరూ సమన్వయంగా పని చేయాలి పిలుపునిచ్చారుగమనిక :- కల్వకుర్తి లో ఎవరు కూడా ఇంచార్జి అనే పేరు వాడకూడదుఅందరూ కూడా మీటింగ్ విజయవంతం చేయడానికి పని చేయండి.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మబ్బు సాయిలు, విరస్వామి, రాదా కృష్ణ, నాని, విష్ణు, శేఖర్ వెంకటయ్య పరమేష్ పరుశరాములు విజయ్ దేవరాజ్ శివ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఆధైర్య పడకండి అండగా ఉంటా..

### అర్హతులైన వారందరికీ పెన్షన్ వచ్చేవరకు ప్రభుత్వం పై పోరాటం చేస్తాం..
### ఆత్మహత్యానికి పాల్పడిన పింఛన్ దారుడు నీ ఫోన్లో పరామర్శించిన కదిరి వైసిపి ఇంచార్జ్ బిఎస్ మక్బుల్ అహ్మద్



**నమస్తే హైదరాబాద్ :** కదిరి నియోజకవర్గం గాండ్లపెంట మండలం గొడ్డువెలగల గ్రామ పంచాయతీ పల్లెవాండ్లపల్లి కు చెందిన దివ్యాంగ పింఛన్ దారుడు బి.నాగార్జున గురువారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పింఛన్ వెరిఫికేషన్ పేరుతో తన పింఛన్ తొలగించారని, తనకు పించనే ఆధారమని,అధికారుల చుట్టూ తిరిగిన ఇక పింఛన్ రాదని ఆవేదన చెందుతూ పురుగుల మందు తాగి ఆత్మహత్నానికి పాల్పడ్డానని ఇది గమనించిన కుటుంబ సభ్యులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.నాగార్జున ని ఫోన్ లో పరామర్శించి ధైర్యంగా ఉండవలసిందిగా మక్బూల్ అహ్మద్ చెప్పారు.పెన్షన్ వచ్చేంతవరకు ప్రభుత్వం పై పోరాటం చేసి అతనికి న్యాయం చేస్తామని మక్బూల్ అహ్మద్ హామీ ఇచ్చారు.

# కొడకండ్ల మండలంలో ఫలించని ఎర్రబెల్లి వ్యూహం..





**నమస్తే హైదరాబాద్ :** కొడకండ్ల మండల రాజకీయాల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి వ్యూహాలు మరోసారి విఫలమయ్యాయి. పార్టీ మారుద్దామని అనుకున్న స్థానిక నాయకులు చివరకు కాంగ్రెస్ పక్షానే నిలబడి, ఈరోజు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలసి తమ మద్దతు ప్రకటించారు..కాంగ్రెస్ వైపు మొగ్గు..ప్రజలతో కలిసి ఉంటూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం కావాలనే ఆలోచనతో స్థానిక నాయకులు కాంగ్రెస్ వైపు నిర్ణయాత్మకంగా అడుగులు వేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రజాసేవా ధోరణి, అభివృద్ధి పట్ల కట్టుబాటు ఈ నిర్ణయానికి కారణమైందని నాయకులు వెల్లడించారు..ఎర్రబెల్లి ప్రచారం వాస్తవానికి విరుద్ధం..ఇక మరోవైపు, ఎర్రబెల్లి వర్గం పెద్ద ఎత్తున వలసలు జరుగుతున్నాయని ప్రచారం చేస్తూనే ఉంది. అయితే వాస్తవానికి ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు ఎంపీ ఎన్నికల ముందు వచ్చిన బిఆర్ఎస్ నాయకులే. చేరింది కేవలం 10 మంది మాత్రమే అయినప్పటికీ, ప్రచారంలో మాత్రం 500 మంది చేరారని చెబుతున్నారు. ఈ తేడా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది..ప్రజల్లో నమ్మకం కోల్పోతున్న ఎర్రబెల్లి..ప్రజలను ఆకట్టుకోవడంలో విఫలమైన ఎర్రబెల్లి, ఇంకా మాయమాటలతో కాలం గడుపుతున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ బలంగా స్థిరపడుతుండగా, ఎర్రబెల్లి వ్యూహాలు ఒక్కొక్కటిగా విఫలమవుతున్నాయి.

## రేపు కల్వకుర్తి పలు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం....
## ప్రజలు సహకరించండి... విద్యుత్ అధికారి శ్రీను...

**నమస్తే హైదరాబాద్ :** విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా రేపు అనగా 22 .8.25 రోజున ఉదయము 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఐ పి డి ఎస్ ఉపకేంద్రము ద్వారా లెవెన్ కె.వి కన్యక పరమేశ్వరి ఫీడర్ నుండి సరఫరా అయ్యే విద్యుత్తు ప్రాంతాలు అయిన వాసవి నగర్ కన్యకా పరమేశ్వరి ....గుడి ఎల్లికల్ రోడ్డు.. కూరగాయల మార్కెట్ శిల్పి హోటల్ ఇన్స్టిక్షన్ బంగ్లా సిల్వర్ జూబ్లీ క్లబ్ ఏరియా గాంధీ నగర్ ఏరియా రిలయన్స్ మార్ట్ బ్రహ్మంగారి టెంపుల్ ప్రాంతాలలో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలియజేస్తున్నాము కావున విద్యుత్ వినియోగదారులందరూ కూడా విద్యుత్ సిబ్బందికి సహకరించవలసిందిగా మనవి చేస్తున్నాము అని విద్యుత్ శాఖ ఏఈ శ్రీను కల్వకుర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# బంజార జాతి గర్వించే ఘనమైన పండుగ తీజ్ పండుగ

**గిరిజన బంజారా మహిళలు అంగరంగ వైభవంగా ఆనందకరంగా ఉత్సాహంగా జరుపుకునే తీజ్ పండగ. గోపాల్పూర్ సేవాలాల్ బంజారా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.**







**నమస్తే హైదరాబాద్ :** గిరిజన బంజారా మహిళలు అంగరంగ వైభవంగా ఆనందకరంగా ఉత్సాహంగా జరుపుకునే తీజ్ పండగ ఉత్సవాల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని కల్లు మండువా జంక్షన్ వద్ద సేవాలాల్ బంజారా సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

తొలుత గిరిజన సోదర సోదరీమణులు ఎమ్మెల్యే నాగరాజు కి గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరింపజేసి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-

ఈ తీజ్ పండుగను గిరిజన మహిళలు ఘనంగా జరుపుతారు. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. తీజ్‌ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. యువతిలు తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. ఉమ్మడి వరంగల్ జిల్లా లో తీజ్ ఉత్సవాలు జోరుగా సాగుతున్నాయి. నేటి హైటెక్ యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారనీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, నాయకులు కందుకూరి పూర్ణచందర్, చింత రమేష్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు భూక్యా విజయ్ కుమార్, సేవాలాల్ బంజారా సంఘం నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డీఎస్సీ మెరిట్ జాబితా

ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించిన డీఎస్సీ రాత పరీక్షకు సంబంధించి మెరిట్ జాబితా శుక్రవారం విడుదల చేయనున్నారు. ఐదారు రోజులుగా తర్జనభర్జన పడిన పాఠశాల విద్యా శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి జిల్లాల వారీగా మెరిట్ జాబితాలను రూపొందించారు. ఆ జాబితాలు జిల్లాలకు పంపుతారు. అదే సమయంలో వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నారు. డీఎస్సీ రాత పరీక్షలో వచ్చిన మార్కులు, టెట్‌లో వచ్చిన మార్కులను కలిపి మెరిట్ జాబితా తయారుచేశారు. దీంట్లో ఏమైనా తప్పులు ఉన్నాయా? అన్నది ఒకటికి రెండుసార్లు సరి చూస్తున్నారు. శుక్రవారం మెరిట్ జాబితా విడుదల చేస్తారు. ఉమ్మడి జిల్లాలో అన్ని కేటగిరీలు కలిపి 1,139 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు. వాటిలో 400 పోస్టులు అల్లూరి సీతారామరాజు జిల్లాలో, మిగిలిన 739 పోస్టులు నగరం, మైదాన ప్రాంతాల్లో ఉన్నాయి. మొత్తం 1,139 పోస్టుల భర్తీకి ఇప్పటికే జిల్లా అధికారులు రోస్టర్ పాయింట్లు రూపొందించి పాఠశాల విద్యాశాఖకు పంపారు. రోస్టర్ పాయింట్లు ఆధారంగానే మెరిట్ జాబితా ఖరారు చేశారు. దీని ఆధారంగా విశాఖపట్నంలో ఈనెల 24 లేదా 25వ తేదీ నుంచి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన చేస్తారని అంచనా వేస్తున్నారు. సర్టిఫికెట్ల పరిశీలన కోసం ఉక్కుటౌన్‌షిప్‌లోని విశాఖ విమల విద్యాలయాన్ని ఎంపిక చేశారు. ఆ పాఠశాలలో 31 గదులలో సర్టిఫికెట్ల పరిశీలనకు ఏర్పాట్లుచేస్తున్నారు. ప్రతి గదిలో 50 మంది వంతున అభ్యర్థులను కూర్చోబెట్టి వారి నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని పరిశీలన చేస్తారు. డీఎస్సీ రాత పరీక్షకు పెట్టుకున్న దరఖాస్తుకు జత చేసిన సర్టిఫికెట్ల నకళ్లతో సరిచూస్తారు. దరఖాస్తులకు జత చేసిన నకళ్ల వివరాలను ఆన్‌లైన్‌లోనే పరిశీలన చేస్తారు. సర్టిఫికెట్ల పరిశీలన కోసం ప్రతి గదికి ఎంఈవో/హెచ్‌ఎం/డిప్యూటీ తహశీల్దారుతో కూడిన బృందాలను నియమించారు. అంటే 31 మంది ఎంఈవోలు, హెచ్‌ఎంలు, డీటీలకు డ్యూటీలు వేశారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఈ మేరకు విశాఖ డీఈవో ప్రేమ్‌కుమార్‌కు ఆదేశాలు జారీచేశారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలో 1:1 ప్రాతిపదికగానే పిలుస్తున్నారు. అంటే 1,139 మందిని పిలుస్తారు. ఒకవేళ ఒక అభ్యర్థి రెండు, మూడు పోస్టులు దక్కించుకునే మార్కులు సంపాదిస్తే ఒక పోస్టును మాత్రమే అతను ఎంపిక చేసుకోవాలి.



# గిరిజన సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం గిరిజనులతో కలిసి ఆడి పాడిన ఎమ్మెల్యే నాగరాజు...

**గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు...**

**సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...**







**నమస్తే హైదరాబాద్ :** గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధి లోని గుండ్ల సింగారం పోలీస్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తీజ్ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు..

తొలుత గిరిజన సోదర సోదరీమణులు ఎమ్మెల్యే నాగరాజుకు గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరింపజేసి ఘన స్వాగతం పలికారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు తమ సంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. బంజారాల ఆత్మగౌరవం కోసం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లోరాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గిరిజనులంతా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బంజారాలు మాట్లాడే ' గోరోబోలీ' భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడానికి కృషి చేస్తానన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన - సింగిలాల్, హన్మకొండ మండల పార్టీ అధ్యక్షుడు మాదాసి విజయ్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, ఎస్టీ సెల్ నాయకులు నూనావత్ జవర్ నాయక్, భూక్యా రాజు నాయక్, మోహన్, ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు గోదారి సరిత, గిరిజన సోదర సోదరీమణులు, మహిళలు పిల్లలు తదితరులు పెద్ద ఎత్తున తీజ్ ఉత్సవాలలో పాల్గొన్నారు...

# అంకుల్ స్టాలిన్ అంటూ పంచ్‌లు.. బీజేపీతో పొత్తుపై తేల్చేసిన దళపతి విజయ్



తమిళ సూపర్‌స్టార్ విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చాక అతిపెద్ద మీటింగ్ నిర్వహించారు. మధురై మానాడు పేరుతో నిర్వహించిన ఈ సభకు 4 లక్షల మంది వచ్చారు. వైఎస్ జగన్ సిద్ధం సభల మాదిరిగా.. ఇక్కడ కూడా విజయ్ ప్రజల్లోకి ఓ ర్యాంప్‌ను వేసి.. అందరికీ అభివాదం చేశారు. కొందరు ఫ్యాన్స్ అత్యుత్సాహంతో ఆయనమీదకు రావడం కూడా కనిపించింది.ఆ తర్వాత ప్రసంగాన్ని ప్రారంభించిన విజయ్ తాను సింహంలా సింగిల్‌గా వస్తున్నానంటూ చెప్పుకొచ్చారు. ఒక్కసారి సింహం గర్జిస్తే 8 కిలోమీటర్లమేర భూమి వణికిపోతుందన్నారు. అడవుల్లో ఎన్నో తోడేళ్లుంటాయి కాని.. ఒకటే సింహం ఉంటుందంటూ.. ఫ్యాన్స్‌ను సినిమాటిక్ డైలాగ్స్‌తో ఉర్రూతలూగించారు. సభ ముందు వరకు బీజేపీతో పొత్తు అనౌన్స్ చేస్తారన్న ఊహాగానాలున్నాయి కాని.. ఆయన వేదికపైకి వచ్చాక తన భావజాలం బీజేపీకి వ్యతిరేకం అంటూ ప్రకటించారు. బీజేపీతో పొత్తు ఉండదు ఉండబోదన్నారు విజయ్. అంతేకాదు డీఎంకే ప్రధాన రాజకీయ శత్రువుగా చెబుతూ.. అంకుల్ స్టాలిన్ అంటూ పంచ్‌లు విసిరారు.అలంగానల్లూరు జల్లికట్టు సాక్షిగా.. మధుర మీనాక్షి సాక్షిగా.. దివంగత ఎంజీఆర్ రాజకీయ స్ఫూర్తితో.. మరో ఎంజీఆర్‌గా పేరుపొందిన విజయ్‌కాంత్ గడ్డపై నుంచి తన రాజకీయ గర్జన చేస్తున్నానంటూ అక్కడి కల్చర్‌ని ఎత్తిచూపుతూ ప్రసంగాన్ని చేశారు. 1967, 1977లో ఎలా అయితే రాజకీయ మార్పులు జరిగాయో.. 2026లోనూ అదే రిపీట్ అవుతుందన్నారు విజయ్. ఇక బీజేపీ తమిళనాడు ముస్లింలను టార్గెట్ చేయడం, తమిళ జాలర్లను నిర్లక్ష్యం చేయడం, అసలు తమిళ కల్చర్‌నే అణచివేయాలని చూస్తోందంటూ విమర్శల దాడి చేశారు. అంతేకాదు.. కేంద్ర ప్రభుత్వం ప్రజలను పాలించడానికి వచ్చిందా? మైనార్టీలను అణచివేయడానికి అధికారం చేపట్టిందా అంటూ ఘాటు విమర్శలు చేశారు. నీట్ రద్దునూ సమర్థించారు విజయ్. ఇక డీఎంకే అధినేత సీఎం స్టాలిన్‌పైనా పంచ్‌ల వర్షం కురిపించారు. అంకుల్ అంటూ వ్యంగ్యంగా సంభోదించారు. ప్రస్తుత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని.. మహిళలపై అఘాయిత్యాలు, నిరుద్యోగ సమస్య, లిక్కర్ స్కాం వంటి ఆరోపణలు ఉన్న డీఎంకే నేతలు మిస్టర్ క్లీన్ ఎలా అవుతారంటూ విమర్శించారు.తాను సినిమాల్లో అవకాశాలు లేక రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజా సేవకోసం వస్తున్నానన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే నా మార్క్ క్లీన్ గవర్నెన్స్ ఏంటో చూపిస్తానన్నారు విజయ్. మొత్తం నాలుగు లక్షల మంది అభిమానులు, సపోర్టర్ల మధ్య జరిగిన తమిళ వెట్రి కళగం మధురై మానాడు సభ హిట్ అనే చెప్పాలి. అయితే ఈ సపోర్ట్ ఎంతవరకు ఓట్లుగా మారతాయన్నది ఆసక్తికరం.

# మున్సిపాలిటీ వార్డులను శాస్త్రీయంగా విభజించాలి-

**నమస్తే హైదరాబాద్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కల్వకుర్తి మున్సిపాలిటీలోని వార్డులను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా విభజన చేయాలని బిజెపి నాయకులు కోరారు ఆర్ డి ఓ ఆఫీస్ లో జరిగిన ఓటర్ లిస్ట్ అవగాహన సదస్సులో బిజెపి నాయకులు పాల్గొన్నారు కల్వకుర్తి ఆర్డీవో గా నూతనంగా నియమింపబడిన ఎంపీ జనార్దన్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించారు తదనంతరం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ లిస్టులో గల పలు సమస్యలను లిఖితపూర్వకంగా అందజేశారు

అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో వార్డులను విభజించేటప్పుడు అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా విభజన చేయడం గతంలో జరిగింది, వార్డుల విభజన జరిగేటప్పుడు అన్ని పార్టీల సమ్మతి తీసుకోవాలి, బిఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని వారిపై తగు చర్యలు చేపట్టాలని, తిలక్ నగర్ కాలనీ ప్రజలకు స్థానికంగానే పోలింగ్ బూతు ఏర్పాటు చేయాలని,

ఒక ఇంట్లోని ఓట్లు అన్నీ కూడా ఒకే వార్డులో ఉండేలా చూడాలని,

18 ఏళ్ళు నిండిన ప్రతి యువతీ యువకులకు వెంటనే ఓటర్ నమోదు కార్యక్రమం చేపట్టాలని, ఇంటి నెంబర్ల ప్రకారం కాకుండా బౌండరీల ప్రకారం వార్డులు ఏర్పాటు చేయాలని, పలు సూచనలు చేశారు పై సూచనలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ లిస్టులు తయారు చేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని తెలియజేశారు...

కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, సీనియర్ నాయకులు, సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, పెద్దారి విజయ్, చందు ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సినిమా



## అందుకే ఆయన స్థాయి వేరు.. స్థానం వేరు.

మెగాస్టార్ చిరంజీవి బర్త్‌డేను అభిమానులు ఓ పండగలా సెలబ్రేట్ చేసుకుంటారు. రక్తదానం, అన్నదానం వంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇప్పటికే చాలా చోట్ల మెగాస్టార్ బర్త్ డే సెలబ్రేషన్స్ ప్రారంభమయ్యాయి. మరోవైపు దర్శక నిర్మాతలు చిరంజీవి సినిమాలకు సంబంధించి వరుసగా అప్డేట్స్ ఇస్తున్నారు. కొద్ది సేపటి క్రితమే విశ్వంభర గ్లింప్స్ రిలీజ్ అయ్యింది. ఇక శుక్రవారం (ఆగస్టు 22) అనిల్ రావిపూడి మెగా 157 టైటిల్ తో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ కానుందని టాక్ నడుస్తోంది. అలాగే వాల్తేరు వీరయ్య దర్శకుడు కే.ఎస్.రవీంద్ర తో మరో మూవీ అనౌన్స్ మెంట్ కూడా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఇప్పటికే సోషల్ మీడియాలో మెగాస్టార్ చిరంజీవి పేరు తెగ మార్మోగిపోతోంది. ఆయన పుట్టిన రోజు పోస్టులు తెగ వైరల్ అవుతున్నాయి. ఇదే క్రమంలో చిరంజీవి చేసిన సేవా కార్యక్రమాలను కూడా మెగా ఫ్యాన్స్ గుర్తు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రముఖ నటుడు శరత్ కుమార్ కష్టాల్లో ఉన్నప్పుడు చిరంజీవి ఏ విధంగా సాయం చేశారో స్వయంగా ఆయన చెప్పిన పాత వీడియోని మెగా ఫ్యాన్స్ బాగా వైరల్ చేస్తున్నారు'ఒకానొక టైమ్‌లో నా సినిమా కెరీర్‌లో డౌన్ ఫాల్ అయ్యాను. అప్పులు బాగా పెరిగిపోయాయి. ఆ సమయంలో ఒక నిర్మాత నా దగ్గరకు వచ్చి చిరంజీవిగారి డేట్స్ తీసుకొస్తే.. ఆయనతో సినిమా తీసి వచ్చిన లాభాలతో మీ అప్పులు తీర్చుకునేలా సహాయం చేస్తానని మాటిచ్చారు. అప్పుడు నాకు వేరే మార్గం కనిపించలేదు. వెంటనే చిరంజీవిగారికి ఫోన్ చేశాను. ' మీతో పర్సనల్‌గా మాట్లాడాలని అన్నాను. వెంటనే ఆయన సినిమా చేస్తున్న సెట్‌కి వెళ్లాను. అప్పుడు ఓ ఫైట్ సీక్వెన్స్ షూట్ లో చిరంజీవి చిత్ర దర్శకనిర్మాతలను పిలిచి 'ఈ షూట్ మళ్లీ పెట్టుకుందాం.. శరత్ వచ్చాడు మాట్లాడాలి' అని నా దగ్గరకు వచ్చేశారు. నాకు ప్రేమగా వడ్డించి, భోజనం చేసిన తర్వాత విషయం ఏమిటో చెప్పమని అడిగారు'నీ డేట్స్ కావాలని చెప్పి.. ఆ నిర్మాత చెప్పిన విషయమంతా చిరుకి చెప్పాను. వెంటనే ఆయన ప్రస్తుతం నేను చేస్తున్న మూవీ కంప్లీట్ అవ్వగానే నీకే డేట్స్ ఇస్తాను. అన్ని ఏర్పాట్లు చేసుకోమన్నారు. మరి పారితోషికం ఎంత ఇవ్వమంటావ్? అని అడిగాను. 'నువ్వు నాకు రెమ్యూనరేషన్ ఇస్తావారా? అని కోపంగా అన్నారు. కష్టాల్లో ఉన్నానని చెప్పావ్‌గా.. నాకు పారితోషకమేమీ వద్దు.. నీకు డేట్స్ ఇస్తున్నాను.. అంతే' అని చెప్పి నన్ను పంపించారు' అని ఈ వీడియోలో చెప్పుకొచ్చారు శరత్ కుమార్. ప్రస్తుతం ఈ పాత వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గొప్పతనానికి మరో నిదర్శనమంటూ అభిమానులు స్పందిస్తున్నారు.





## జ్వరం వచ్చినప్పుడు పిల్లలకు ఎలాంటి ఆహారం ఇవ్వాలి..?

వాతావరణంలో మార్పులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కారణంగా చాలా మంది పిల్లలు జ్వరం, జలుబు వంటి ఆరోగ్య సమస్యలకు పదే పదే గురవుతుంటారు. ఇలాంటి పిల్లలు సరిగ్గా తినరు. దీని కారణంగా పిల్లల ఆరోగ్యం మరింత క్షీణిస్తుంది. ఇటువంటి సమయాల్లో జ్వరం ఉన్న పిల్లలకు ఏ విధమైన ఆహారాలు ఇవ్వాలి అనే విషయంలో సందేహాలు తలెత్తుతాయి. ఎందుకంటే ఆరోగ్యకరమైన ఆహారం శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడుతుంది.

పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు ఇవ్వాల్సిన ఆహారాలు ఇవే..

సూప్‌జి

పిల్లలకు జ్వరం వచ్చినప్పుడు సూప్ ఇవ్వడం చాలా మంచిది. సూప్‌లో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇది పోషకమైన ఆహారంగా మారుతుంది. ఇది పిల్లలు జ్వరం నుండి కోలుకోవడానికి సహాయపడుతుంది. దీనితో పాటు పిల్లలు కూడా రాగి అంబలిని తాగవచ్చు. వైరల్ జ్వరంతో బాధపడుతున్న పిల్లలు రాగి అంబలిని తాగడం మంచిది. ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది సులభంగా జీర్ణమవుతుంది.

ద్రవ ఆహారాలు

జ్వరం సమయంలో శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కాబట్టి పిల్లలకు నీరు అధికంగా అందించడం చాలా ముఖ్యం. ఇటువంటి పరిస్థితిలో నీరు, కొబ్బరి నీళ్లు ఇవ్వడం వల్ల పిల్లల శరీరంలో నిర్జలీకరణం తొలగిపోతుంది. పెరుగు కూడా ఇవ్వవచ్చు. ఇందులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.సీజనల్ పండ్లు

జ్వరం సమయంలో శరీరానికి ఎక్కువ విటమిన్లు, శక్తి అవసరం. కాబట్టి పిల్లలకు సీజనల్ పండ్లను ఇవ్వాలి. అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. సులభంగా జీర్ణమవుతుంది. కడుపుకు తేలికగా ఉండేందుకు ఆపిల్స్, బేరి పండ్లను కూడా పిల్లలకు తినడానికి ఇవ్వవచ్చు. బొప్పాయి, నారింజ పండ్లు తినడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉ ంటుంది. జ్వరంతో బాధపడుతున్న పిల్లలకు పుచ్చకాయ ఇవ్వడం వల్ల వారి శరీరంలో నీటి శాతం పెరిగి జ్వరం నుంచి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

ఏ ఆహారాలు తినకూడదు..

జ్వరం ఉన్న సమయంలో పిల్లలకు కొన్ని ఆహారాలు ఇవ్వకూడదు. ఎందుకంటే అవి జీర్ణం కావడం కష్టం. ఇది పిల్లల ఆరోగ్యాన్ని మరింత దిగజార్చుతుంది. అందువల్ల జ్వరం ఉన్న సమయంలో పిల్లలకు కారంగా, నూనెతో కూడిన, వేయించిన ఆహారాలు, చాక్లెట్, కుకీలు, ఇతర తీపి పదార్థాలు ఇవ్వకూడదు. అలాగే వారికి చల్లని పానీయాలు ఇవ్వడం మంచిది.



## గ్రైప్ వాటర్ పిల్లలకు సురక్షితమేనా..?

పిల్లల డాక్టర్ కారుణ్య చెప్పినదాని ప్రకారం.. చాలా మంది తల్లిదండ్రులు ఇప్పటికీ గ్రైప్ వాటర్ ను పిల్లల కోసం సురక్షితమైన చిట్కాగా భావిస్తున్నారు. కడుపు నొప్పి, గ్యాస్ లాంటి సమస్యలు తగ్గుతాయని అనుకుంటారు. కానీ నిజానికి ఇది వైద్యపరంగా నిరూపించబడని పరిష్కారం.

గ్రైప్ వాటర్ వల్ల కలిగే సమస్యలు

సైంటిఫిక్‌గా ప్రూవ్ అవ్వలేదు.. ఈరోజు వరకు గ్రైప్ వాటర్ పిల్లల సమస్యలను తగ్గిస్తుందని ఏ సైంటిఫిక్ పరిశోధన కూడా నిరూపించలేదు.

హానికరమైన పదార్థాలు ఉండే అవకాశం.. మార్కెట్లో దొరికే కొన్ని బ్రాండ్లలో ఆల్కహాల్, షుగర్, కృత్రిమ రంగులు, ఫ్లేవర్స్ ఉండవచ్చు. ఇవి పసిపిల్లల ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.

పాల పోషణపై ప్రభావం.. గ్రైప్ వాటర్ తాగిన పిల్లలు పాలు తాగడం తగ్గించవచ్చు. దీని వల్ల సరైన పోషకాలు అందక పిల్లల కడుపు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పరిష్కారాలు ఏంటి..?తరచూ త్రేన్పులు (బర్పింగ్) తీయించడం.. ప్రతిసారి పాలు పట్టించిన తర్వాత పిల్లల్ని భుజంపై వేసుకుని నెమ్మదిగా వెన్నుపై నిమిరితే కడుపులో గ్యాస్ పోతుంది.సరైన పాలు పట్టే పద్ధతులు.. పిల్లల తలను కొంచెం పైకి ఉంచి పాలు పట్టించడం వల్ల పాలు సులభంగా జీర్ణమవుతాయి.

డాక్టర్ సలహా తీసుకోవడం.. పిల్లలకు పదే పదే కడుపు సమస్యలు వస్తే సొంత వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

గ్రైప్ వాటర్ వాడకాన్ని ఆపడం ఒక చిన్న నిర్ణయంలా అనిపించవచ్చు. కానీ అది మీ బిడ్డ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. పాత పద్ధతులు లేదా సాధారణ నమ్మకాలు కంటే.. డాక్టర్ సూచనలు పాటించడం ఎల్లప్పుడూ సురక్షితం.

## ఆసియా కప్?కు ఇప్పటివరకు ఏయే దేశాలు తమ జట్లను ప్రకటించాయి?



ఆసియా కప్ 17వ ఎడిషన్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. భారత్, పాకిస్థాన్‌తో సహా మొత్తం 8 జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటాయి. మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం ఇప్పటికే కొన్ని దేశాలు తమ జట్లను ప్రకటించగా, మరికొన్ని దేశాలు తమ స్క్వాడ్ వివరాలను ఇంకా వెల్లడించలేదు. భారత జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్‌గా శు భమన్ గిల్ ఎంపికయ్యారు.

ఆసియా కప్ 2025లో పాల్గొనే జట్లు

ఈసారి ఆసియా కప్‌లో మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపులో 4 జట్లు ఉంటాయి. గ్రూప్ దశలో ప్రతి జట్టు తమ గ్రూపులోని ఇతర జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత, రెండు గ్రూపుల నుంచి టాప్-2 జట్లు సూపర్ 4 రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఆ తర్వాత టాప్-2 జట్లు సెప్టెంబర్ 28న దుబాయ్‌లో ఫైనల్‌లో తలపడతాయి.

గ్రూప్ ఏ: భారత్, ఒమన్, యూఏఈ, పాకిస్థాన్

గ్రూప్ బీ: ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్

ఇప్పటివరకు టీమ్‌లను ప్రకటించిన దేశాలు

భారత్:

స్క్వాడ్: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

పాకిస్థాన్:

స్క్వాడ్: సల్మాన్ అలీ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకర్ జమాన్, హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం జూనియర్, సాహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయూబ్, సల్మాన్ మీర్జా, షాహీన్ అఫ్రిది, సుఫ్యాన్ మోకిమ్.

బంగ్లాదేశ్:

స్క్వాడ్: లిటన్ దాస్ (కెప్టెన్), తంజిద్ హసన్ తమీమ్, మహ్మద్ నయీమ్ షేక్, సౌమ్య సర్కార్, మహ్మద్ పర్వేజ్ హుస్సేన్ ఇమాన్, తౌహీద్ హృదోయ్, జాకీర్ అలీ అనిక్, మెహదీ హసన్ మీరాజ్, షమీమ్ హసన్ పట్వారీ, నజ్ముల్ హసన్ శాంటో, రిషాద్ హసన్, షాక్ మెహదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నాసుమ్ అహ్మద్, హసన్ మహ్మద్, తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, మహ్మద్ సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖాలిద్ అహ్మద్, నూరుల్ హసన్ సోహన్, మహీదుల్ ఇస్లాం భుయియాన్, సైఫ్ హసన్.

ఆఫ్ఘనిస్తాన్:

స్క్వాడ్: రషీద్ ఖాన్ (కెప్టెన్), రెహ్మానుల్లా గుర్బాజ్ (వికెట్ కీపర్), సదీకుల్లా అటల్, వఫివుల్లా తరీ?ల్, ఇబ్రహీం జద్రాన్, దర్వేష్ రసూలీ, మహ్మద్ ఇషాక్, మహ్మద్ నబీ, నంగ్యాల్ ఖరోటి, షర్ఫుద్దీన్ అష్రఫ్, కరీం జనత్, అజ్మతుల్లా ఒమర్ జాయ్, గుల్బదిన్ నయిబ్, ముజీబ్ జద్రాన్, ఎ.ఎం. గజ్నఫర్, నూర్ అహ్మద్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్-ఉల్-హక్, ఫరీద్ మాలిక్, సలీమ్ సఫీ, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, బషీర్ అహ్మద్.

ఇంకా తమ జట్లను ప్రకటించని దేశాలు

ఆసియా కప్ 2025 కోసం ఒమన్, యూఏఈ, శ్రీలంక, హాంకాంగ్ జట్లు తమ స్క్వాడ్‌లను ఇంకా ప్రకటించలేదు. అభిమానులు ఈ జట్ల ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..